## నిర్లక్ష్యం చేస్తే విధుల నుంచి తొలగిస్తాం

● మిషన్ భగీరథ వాటర్‌మెన్‌లకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక

**జడ్చర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం వహించే వాటర్‌మెన్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. గతంలో కూడా హెచ్చరికలు చేసినా తమ వైఖ రిని మార్చుకొని వాటర్‌మెన్‌లను విధుల నుండితొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియ మించడానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ వాటర్ మెన్‌ల పనితీరుపై తమకు ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. కొంతమంది వాటర్ మెన్‌లు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం, నిర్ణీత వేళల్లో తగినంత సమయం నీటి సరఫరా చేయకపోవడం వల్ల పలు గ్రామాలలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో ప్రజలకు తక్కువ నీటిని సరఫరా చేసి తమకు కావాల్సిన పరిశ్రమ లకు ఎక్కువ నీటిని పంపిణీ చేస్తున్నట్లు కూడా ఫిర్యాదులు అందాయన్నారు.ప్రత్యేకించి బాలా నగర్, జడ్చర్ల మండలాల్లోవాటర్ మెన్‌లపై ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాటర్ మెన్‌లను ఉద్యోగాల నుంచి తొలగించే అవకాశం ఉన్నా మానవతా దృక్పథంతో తాము ఆ పని చేయలేదన్నారు.

## పేదల కడుపునింపడమే ప్రభుత్వ లక్ష్యం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో మండల బాగోగులు చూడడం తమ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉచిత సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతవాసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున అందజేయడం జరిగిందని వారు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని ఈ పథకం పేదలకు వరమని వారు అన్నారు. పేదల ఆకలిని గుర్తించి ప్రతి ఒక్కరి కడుపు నింపాలని ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చరిత్ర చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశపెట్టారని వారు తెలిపారు. మండలంలోని దేవదారి కుంట తాండ, పిరట్వాన్‌పల్లి, గువ్వలోని పల్లి, సదగోడు తదితర గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బాల్‌రాం నాయక్,మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, రేషన్ డీలర్లు బుషిరాజు మల్లయ్య, శంకర్, కృష్ణయ్య, మండల బిసి సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, మండల ఎస్టీ సెల్ నాయకులు రాందాస్, రతన్ సింగ్, బాలు, గోవింద్ సింగ్, చందు, బాల్‌రాం, రమేష్,మాత్రు, రమేష్, నరేందర్,గిరిజనులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం

◆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్

**కోయిలకొండ,ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్ అన్నారు. శని వారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ఆశయమన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి ఆశీస్సులతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. పల్లె ప్రాంతాలలో మట్టి రోడ్లు కనపడకుండా సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండలంలోని చాలా గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల శేఖర్ ముదిరాజ్, రవి నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.రామస్వామి, సుధాకర్‌రెడ్డి, ఎం.రాము నాయక్, బూరుగుపల్లి ఎల్లాగౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, వడ్డే నారాయణ, కుమార్, శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, సత్తయ్య, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ చైర్మన్లు

**గద్వాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** చేనేత ఐక్యవేదిక తెలుగు క్యాలెండర్ ను మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్ లు ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయంలో శనివారం తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరిత మాట్లాడుతూ తెలుగు సంవత్సరం క్యాలెండర్ రూపొందించడం చాలా శుభ సందర్భం అన్నారు. దేశభాషలందు తెలుగు భాష లెస్స అన్న విధంగా మనం ఉగాది నుండి ఉగాది వరకు పంచాంగం మొదలవుతుంది కాబట్టి క్యాలెండర్ కూడా ఉగాది నుండి ఉగాదికి రూపొందించిన తెలంగాణ చేనేత వేదిక కమిటీ సభ్యులందరికీ కూడా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత కార్మికుల సమస్యల పట్ల కమిటీ దృష్టి పెట్టాలన్నారు. అందుకు మా పూర్తి సహకారంఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు, పులిపాటి వెంకటేష్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, చేనేత సంఘం నాయకులు కాంళ్లే సురేందర్, శేఖర్, సురేష్, రాఘవేంద్ర, ఆనంద్, నాగరాజు, పాతపాలెం ఆనంద్‌గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కౌసర్ బేగ్,పాల్వాయి అయ్యప్ప, సమి, కిఫాయితుల్లా, బంగి నవీన్ తదితరులు ఉన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో విద్యుత్ స్తంభానికి మంటలు

-అప్రమత్తమైన అధికారులు.. తప్పిన పెను ప్రమాదం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ముఖద్వారం వద్ద గల విద్యుత్ స్తంభానికి అమర్చిన ఇంటర్నెట్ తీగలకు మంటలు రావడంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. వెంటనే హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యుత్‌శాఖ అధికారులు అక్కడికి చేరుకొని ప్రమాదం చోటు చేసుకోకుండా మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ శాఖ సిబ్బంది చాకచక్యంగా రాత్రివేళ కాలిపోయిన తీగలను తీసివేసి వెంటనే విద్యుత్ లైన్‌మెన్ ఎండి.ఆజం ఫైర్‌స్టేషన్ వాహనమెక్కి దానిపై నుంచి స్తంభాన్ని ఎక్కి చాకచక్యంగా విద్యుత్ పునరుద్ధరింపజేశారు. కార్యక్రమంలో ఏఈ మన్యా నాయక్,లైన్ మెన్ ఎమ్.డి.ఆజం ఫైర్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**మల్దకల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మల్దకల్ మండల పరిధిలోని శనివారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఇందులో మాజీ సర్పంచ్ కొత్తింటి నారాయణ జయమ్మ మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, లద్ది నర్సింలు, నర్సింలు పోస్ట్ తిమ్మన్న, బాపన్ భాయ్ చంద్రన్న, జెసిబి వీరన్న ,మర్మకులవై కిష్టన్న, ఈరన్న గౌడ్, జైపాల్ తిమ్మప్ప, పెద్దబాబు, హుజూర్, మాజీ ఉప సర్పంచ్ బేరం నర్సింలు, పుండుకూర వెంకటేష్, నారాయణ, మద్దిలేటి, మీసేవ సిద్దయ్య, బజరన్నా, వడ్డంబాయ్ తిమ్మన్న, గోపాల్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

**లింగాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** నిరుపేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు.శనివారం మండలంలోని సూరపూర్, అంబట్ పల్లి,ఆవుసలికుంట, లింగాల తదితర గ్రామాల్లో డిప్యూటీ తహశీల్దార్ కృష్ణాజీతో కలిసి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. నిరుపేదలకు కడుపు నింపడమే లక్ష్యంగా, రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సన్న బియ్యాని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు సీతారాం నాయక్, అనిల్, సిబ్బంది సతీష్,రేషన్ డీలర్లు ఎల్లాగౌడ్, అరవింద్ గౌడ్, శేఖర్, వాడకట్టు తిరుపతయ్య, కాంగ్రెస్ మండలధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు, మాజీ సర్పంచ్ నాగ రవిశంకర్, నాయకులు శంకర్ నాయక్, రాజు నాయక్, పూజారి వెంకటయ్య, ఇందిరమ్మ, విజయలక్ష్మి, నందిని, విష్ణు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ ఏప్రిల్5 ప్రభాతవార్త :** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామం పసుపుల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ద్వారా మరొక్కసారి నిరూపించుకున్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన ఆహారాన్ని తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ఈనాడు రుజువు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు బెలగొండి ఈరన్న,పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి,పోలమొనీ రామకృష్ణ, జంగిడి ఆంజనేయులు, జంగిడి రవి, టెన్షన్ రఘు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని శనివారం నారాయణపేట పట్టణంలోని 21వ వార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుకలి వెంకటయ్య, డా. యూసుఫ్ తాజ్, అనిల్, రవి కిరణ్, రమేష్ వెంకటేష్ అనిరుద్దీన్, శశి కిరణ్, అంజి, ప్రవీణ్ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపే నిజమైన గౌరవం

-ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి


మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** సమాజ సేవకు గుర్తింపే నిజమైన గౌరవమని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవకు గుర్తింపే నిజమైన గౌరవమని,సామాజిక రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖులకు అంచనాలకు మించి గౌరవం ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కమ్యూనిస్టుగా ఆయన జీవితం అంకితం చేశారని, ఆయన ప్రజలకు చేస్తున్న సేవ జనాధరణ అభినందనీయమని, నేటి యువతే కాకుండా ప్రజా జీవితంలోఅందరం ఆయనను ఆదర్శంగాతీసుకుని ముందుకు సాగాలని అన్నారు. కీర్తి శేషులు సి.నారాయణ రావు తన రాజకీయ జీవితానికి మొదటి దశలో బాసటగా నిలిచి వారి కుటుంబమంతా అండగా నిలిచిందని అన్నారు.తల్లి తండ్రులను స్మరిస్తూ అవార్డు నెలకొల్పడం నేటిరోజుల్లో చాలా అరుదైన విషయమని అన్నారు. అనంతరంమాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్యను శాలువతో సత్కరించి రూ.25వేల నగదుతో పాటు సన్మాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## దేవాలయాభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటా...

టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఊర్కొండ, ఏప్రిల్5 ప్రభాతవార్త:** దేవాలయాలాభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటానని, దేవాలయాభివృద్ధికి తన వంతు సహయ సహకారాలు అందిస్తానని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఊర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయాన్ని శనివారం టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ అర్చకులు,అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. దేవాలయ సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం శుద్ధ జలాలకు సుమారు రూ.5లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు దేవాలయ పాలకమండలి సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన ఇష్టదైవం ఆంజనేయస్వామిఅని,ఆ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆంజనేయస్వామికి తన వంతు సేవ చేసుకునే భాగ్యం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దృష్ట్యా అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి దేవాలయం తరఫున ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు అయూబ్ పాషా, రమేష్ నాయక్, అబ్దుల్ సమీ, గోపి, శ్రీను,యువజన అధ్యక్షులుఆదినారాయణ, నాయకులు వహీదోద్దీన్, మనోహర్‌రెడ్డి, పాలకమండలిసభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వకంగా పండుగలు జరుపుకోవాలి

◆ శాంతి సమావేశంలో డిఎస్‌పి వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాబోయే అన్ని మతాలకు సంబంధించిన పండగలు కూడా సామరస్యపూరిత వాతావరణంలో, పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జరుపుకోవాలని డిఎస్‌పి వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు, డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్ సమన్వయంతో శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ మతాలకు చెందిన సమాజ పెద్దలు, శాంతి సభ్యులు హాజరై భాగస్వామ్యమయ్యారు. సమావేశంలో ఇటీవల నిర్వహించిన ఉగాది, రంజాన్ పండగలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగిన విషయాన్ని డీఎస్పీ గుర్తు చేశారు.మతాల మధ్యస్నేహ భావన పెంపొందించి, శాంతి భద్రతలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.సంఘంలో సమగ్ర అభివృద్ధికి శాంతి అవసరమనీ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## శివకుమార్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



**కల్వకుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్‌కు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ నేషనల్ యూత్ అవార్డు దక్కింది. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ శివకుమార్‌ను అభినంధించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ శివ కుమార్‌కు ఈఅవార్డు రావడంచాలా గొప్ప విషయమని,2 తెలుగు రాష్ట్రాల్లో నుంచి మన నాగర్‌కర్నూల్ జిల్లాకు ఈ అవార్డు రావడంతో నాగర్‌కర్నూల్‌జిల్లాకుమంచి పేరుసాధించి పెట్టారని కొనియాడారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమలు చేసి యువతకు,సామజిక అభివృద్ధికి ముందడుగు వేయాలని సూచించారు.

## సామాజిక ఉద్యమకారుడు శంకరయ్య

టిఎస్‌యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం ద్వారా శంకరయ్య కుటుంబానికి రూ.6 లక్షల చెక్కు అందజేత

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆడిట్ కమిటి సభ్యులుగా పనిచేస్తూ మరణించిన శంకరయ్య సామాజిక ఉద్యమకారుడు అని ఆయన సేవలు చిరస్మరణీయం అని వారి నడవడిక ఆచరణీయం అని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శంకరయ్య సంస్మరణ సభ నిర్వహించి వారి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కార్యదర్శి జి.వి.నాగమల్లేశ్వర రావు చేతులమీద చెక్ అందచేశారు. రెండు సంవత్సరాలుగా 38 కుటుంబాలను ఒక్కో కుటుంబానికి రూ. 6 లక్షల చొప్పున ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్,ఎన్.వెంకటేష్ లు మాట్లాడుతూ శంకరయ్య ఉమ్మడి జిల్లాలో జిల్లా కార్యదర్శిగా,మండల అధ్యక్షులుగా అనేక సేవలు చేసి మార్గదర్శకులుగా నిలిచారని వారి స్ఫూర్తితో అందరం సంఘ అభివృద్ధిలో పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఎన్. కిష్టయ్య,జిల్లాఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్సిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్, జిల్లా ఎఫ్‌డబ్లుఎఫ్ జిల్లా కన్వీనర్ డి.అజయ్,జిల్లా కార్యదర్శులు మన్యం,వేణుగోపాల్, హేమంత్ కుమార్, కిష్యానాయక్ వెంకటయ్య, సుదర్శన్, జయంతి, ఖాదరయ్య జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్, జిల్లా కమిటి సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ వర్మ,రాములు, వెంకటయ్య,రాధ, రాములు, ఆయూబ్, రమేష్, కన్నయ్య, అక్తర్ హుస్సేన్, అంజిలయ్య, జి.నరేష్, కృష్ణ, చంద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్న బియ్యం పథకం

◆ మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి


సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్న బియ్యం పథకం వరం లాంటిదని పేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.మక్తల్ మండలంలోని జక్లేర్‌లో శనివారం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క జక్లేర్ గ్రామంలోనే దాదాపు 970 రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల రూ.9.63 లక్షల విలువ గల సన్న బియ్యం ను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. పేదలకు అందించే ప్రతి కిలో సన్న బియ్యం కోసం ప్రభుత్వం రూ.40లను ఖర్చు చేస్తున్నది అన్నారు. గ్రామంలో 52 కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులను జారీ చేయడం జరిగిందన్నారు.అలాగే గ్రామంలో 673 మంది రైతులకు రూ.6.63 కోట్లతో రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామానికి దాదాపు 40 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ప్రతి కాలనీలోనూ సిసి రోడ్లు, డ్రైనేజీలనిర్మాణం చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ అభివృద్ధికి కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ డిటీ గురు రాజారావు, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు కట్ట సురేష్, రేషన్ డీలర్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**మక్తల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శనివారం స్థానిక ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి అందజేశారు. పట్టణంలోని కేశవనగర్‌కు చెందిన జుట్ల గణేష్, చిన్న చెన్నప్ప,బురాన్ గడ్డకు చెందిన రిజ్వాన్‌లకు చెక్కులను అందజేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు రంజిత్‌రెడ్డి, కట్టా వెంకటేష్, గోవర్ధన్, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాదయాకర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే


సీతా దయాకర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట, మార్చి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం శనివారం తన స్వగ్రామమైన పర్కాపూర్‌కు చేరుకోవడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా పదవి బాధ్యతలు చేపట్టడంతో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాల్లో పార్టీగెలుపుకై అంకితభావంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతా దయాకర్‌కు సముచిత స్థానం కల్పించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని బాలల హక్కుల పరిరక్షణకై కృషి చేయాలని కోరారు. దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లోని కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చారు. కొత్తకోట సీత దయాకర్‌ను శాలువా పూలమాలలతో సన్మానించారు. మద్దతుదారులతో కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి స్వగృహం కళకళలాడింది.

## కేంద్రం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం

● మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య


మాట్లాడుతున్న మాజీ జడ్పి చైర్మన్ సరిత, మైనారిటీ నాయకులు

**గద్వాల, ఏప్రిల్5 ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రాజ్యంగా వ్యతిరేకం అని మాజీ జడ్పి చైర్మన్ సరితా తిరుపతయ్య శనివారం అన్నారు. మైనారిటీలకు రక్షణగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అ నబీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడం జరిగినదన్నారు. సెక్యులర్ వాదుల ముసుగులో మైనారిటీలకు చంద్రబాబు, నితీష్ కుమార్‌లు మోసం చేస్తున్నారన్నారు.ఇటీవల కేంద్రం లోక్‌సభ, రాజ్యసభ లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లింల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని పేర్కొంటూ సరితా తిరుపతయ్య మైనారిటీ నేతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్, ఇసాక్ జిల్లా కాంగ్రెస్ పార్ట్ మైనారిటీ సెల్ చర్మన్ కిఫాయతుల్లా,పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు కౌసర్ బేగ్ తదితరులు ఉన్నారు.

## భక్తి ద్వారానే ముక్తి లభిస్తుంది


హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమంలో పలువురు నాయకులు

**వెల్దండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పూరి చిన్న, పూరి బాలరాజ్ నివాసంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమాన్ చాలీసా బృందంచే 54 సార్లు చాలీసా పఠనం గావించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నిర్వాహకులు పూరి చిన్న బాల్‌రాజుతోపాటు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

**ఉట్కూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఉట్కూరు మండల శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఉట్కూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7700/ రూ. 6 సెల్ ఫోన్లు, 3 బైక్‌లు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

## ఇసుక డంపులు సీజ్

**మద్దూర్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని భూనీడు వాగు దగ్గర అక్రమంగా నిలువ చేసి ఉన్న ఇసుక డంపులను మద్దూర్ పోలీసులు రెవిన్యూ సిబ్బంది శనివారం రోజు ప్రాథమిక సమాచారం మేరకు వెళ్లి పది ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఎవరైనా సరే అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## దట్టమైన పొగకు కనిపించని రోడ్డు

రోడ్డు కనిపించక ట్రాక్టర్‌ను ఢీకొన్ని ఇద్దరి గాయలు


ప్రమాదంలో యువకులకు కాలు విరిగిన దృశ్యం

**ధన్వాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో గురుకుల హాస్టల్ దగ్గర కొందరు వ్యవసాయ రైతులు రోడ్డు పక్కల వేస్టేజ్ చెత్త అంటించడంతో దట్టమైన పొగకు రోడ్డు కనిపించక ఇంజమూర్ గ్రామ ట్రాక్టర్ కిష్టపూర్ నుంచి ధన్వాడకు వస్తుంటే ధన్వాడ నుంచి మరికల్ గ్రామస్తులు కిష్టపూర్‌కు వెళ్తూ రోడ్డు కనిపించక ట్రాక్టర్‌కి ఢీకొన్నారు. అందులో ఇద్దరికీ కాలు విరిగాయి. అక్కడఉన్న స్థానికులు 108కి ఫోన్ చేసి వారిని హాస్పిటల్‌కి పంపించామని స్థానికులు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీ

**భూత్పూర్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లిలో ఉన్న ఎంవీఎస్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వాలంటీర్‌గా నిర్వహిస్తున్నఎన్ఎస్ఎస్ ర్యాలీ శనివారం భూత్పూర్ చౌరస్తాలో నిర్వహించారు.జాతీయ సేవా కార్యక్రమాల విశిష్టతను తెలిపే ఎన్ఎస్ఎస్‌కు సంబంధించిన నినాదాలు చేస్తూఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులుర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుభాషిణి ఇతర ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**మల్దకల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈఓ సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయము వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.


వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట పట్టణంలో పరిసర ప్రాంత ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి వెళ్లే సమయంలో షాపింగ్ చేసే సమయంలో, డబ్బులు ఎక్కువగా ఉండి బ్యాంకుకు తీసుకెళ్లే సమయంలో దొంగలు మన దగ్గరలో ఉండి ప్రజలను ఏమార్చి ఏమరపాటుగా ఉన్నప్పుడు రెప్పపాటులో దొంగతనలు చేస్తూ పరారవుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగాఉండాలని నారాయణపేట పోలీసులు కరపత్రాలు ద్వారా శనివారం జిల్లా కేంద్రంలో బ్యాంకుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, గోల్డ్ మార్కెట్ల వద్ద, షాపింగ్ మాల్‌లో వద్ద, ఆర్డిఓ ఆఫీస్, బస్టాండ్ వద్ద, ప్రధాన చౌరస్తాల్లో కరపత్రాలను పంచుతూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట పోలీసు వారి సూచనలు పాటించాలు మీ నగలు, బంగారం, డబ్బు, సెల్ ఫోన్ల పట్ల జాగ్రత్త వహించాలి. బ్యాంకు నుండి కానీ లేదా మరే ఇతర సంస్థ నుండి గాని బంగారం లేదా డబ్బులు డ్రా చేసి తీసుకుంటున్నట్లయితే మీరు జాగ్రత్తగా ఉండాలి. మీరు డ్రా ప్రదేశం నుండి మిమ్మల్ని గుర్తుతెలియని దొంగలు మీకు తెలియకుండానే ఫాలో అవుతారు. మీరు పరధ్యానంగా ఉన్నప్పుడు లేదా మీ యొక్క దృష్టిని మరచి మీరు తీసుకువస్తున్న డబ్బును లేదా బంగారాన్ని కాజేస్తారు. బ్యాంకు వద్ద నుండి డ్రా చేసిన తర్వాత మీ యొక్క మోటార్ సైకిల్ లో గాని లేదా కారులోగాని మీ నగదు లేదా డబ్బులను పెట్టే విషయాన్ని గమనించి మీరు మీ యొక్క వాహనాన్ని ఎక్కడన్నా ఆపి ఏదైనా మరే ఇతర పని గురించి పక్కకు జరగగానే వారు అట్టి సొత్తును కాజేస్తారు అన్నారు. అంతేకాకుండా మీ యొక్క జేబులో పెట్టుకున్న సెల్ ఫోన్ గాని డబ్బులు కానీ మీ పక్కనే ఉంటూ మీరు పరధ్యాన్నంగా ఉన్నప్పుడు లేదా మీ దృష్టిని మరిచి కాజేసే అవకాశం ఉందన్నారు. ఏటీఎం కార్డు ద్వారా పైసలు తీయడానికి ఏటీఎం సెంటర్ కి వెళ్ళినప్పుడు మీకు తెలిసిన వ్యక్తులు లేదా బ్యాంక్ సిబ్బంది సహాయం మాత్రమే తీసుకోవాలి.గుర్తు తెలియని వ్యక్తుల సహాయం తీసుకున్నట్లయితే వారు మీ ఏటీఎం కార్డును మార్చి అందులో ఉన్న పైసలు మొత్తం కూడా కాజేసే అవకాశం ఉంది. మీకు ఎటువంటి అనుమానం వచ్చిన లేదా అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100 కాల్ చేయండి లేదా సెల్ 9712670404 ఎస్పీ తెలిపారు.

## బునియాద్పూర్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**పెబ్బేరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం బునియాద్పూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారంరాత్రి పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న వివిధ రకాల నైపుణ్యాలను వెలికి తీయగల సత్తా ప్రభుత్వ పాఠశాలకు ఉందని ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయులు అందించే ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత మన అందరిది అందుకు గ్రామ ప్రజలు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ఈ పాఠశాలలో పిఎంశ్రీ కింద ఏర్పాటు అయినందుకు పూర్వ పాఠశాల విద్యార్థులకు ఆటపాటలతో బోధనను అందించాలని ఉద్దేశంతో అందంగా తీర్చిదిద్దిన తరగతి గదిని ఎంఈఓ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి అభినందించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ముత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగ శేషు, ఉపాధ్యాయులు దయానంద్, దుర్గాప్రసాద్ ,పాఠశాల చైర్మన్ భాగ్యమ్మ, నాయకులు వనం రాములు, వెంకటేష్ సాగర్, మల్లేష్ యాదవ్, మహేష్,విద్యార్థులతల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సీతా దయాకర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అమరచింత, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మహబుబ్‌నగర్ ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కొత్తకోట సీతా దయాకర్ రెడ్డికి తెలం గాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులయ్యారు. శనివారం అమరచింత కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నచింతకుంట మండలం పర్కాపురం స్వగృహంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు,మహంకాళి విష్ణు, తిరుమలేష్,ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు ప్రభుదాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాకేష్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు హరీష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు జిఎం విష్ణు, దేవరకొండ మోహన్, జానిస్ట్, లక్ష్మణ్, పెద్ద బాలరాజ్, శ్రీను, రవి, మన్నన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి డీకే అరుణకు రుణపడి ఉంటాం

● మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్సర్ పాషా

**గద్వాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మా బాధలు తీర్చిన ఎంపి డీకే అరుణకు రుణపడి ఉంటామని, బొడుప్పల్ వక్ఫ్ బాధితులు అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా మాట్లాడుతూ వక్ఫ్ చట్టం చారిత్మక బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడం తో ముస్లిం సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణలో ముస్లిం సమాజం తరుపున నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్దీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక, సామాజిక ప్రగతికి, ఉపయోగపడుతాయన్నారు. దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుందన్నారు. జేపీసీ కమిటీ మెంబర్‌గా ఉన్న బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ ఉండటం తో తెలంగాణ లో ఉన్న బొడుప్పల్ లో 8 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వారికి ధన్యవాదాలు అని తెలిపారు. అజ్మీర్ దర్గా సజ్జద్ ,నసిరుద్దీన్ చిస్తి వక్ఫ్ బిల్లు కు మద్దతు తెలిపారన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతోవారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు.ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని, ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా పేద ముస్లిం ల ప్రయోజనాలను దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇతర విపక్షాలు దేశములో అస్థిరతను సృష్టించడానికి ప్రయత్నించినా,బీజేపీ పై మోదీ పైన విషం చిమ్మిన మైనార్టీ వర్గాలు వక్ఫ్ సవరణ బిల్లును స్వాగతించాయన్నారు.ఈ విషయాలను ప్రజలోకి తీసుక వెళ్ళాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు టి.రామాంజనేయులు,రాష్ట్ర కౌన్సి ల్‌సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు దేవాదాస్, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, అసిఫ్, అత్వర్ రహిమాన్, బిజెపి నాయకులు డబ్బిలేటి నరసింహ, మోహన్‌రెడ్డి ఉన్నారు.

## పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** చిమంగుంటపల్లి గ్రామ నివాసి ఎబి హాస్టల్ పూర్వ విద్యార్థి గోర్ల వెంకటయ్య ఆకస్మిక మరణం చెందాడు. తోటి మిత్రులు వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గత నెల మార్చి 16 తేదీ నాడు వనపర్తి కెడిఆర్ నగర్‌లోని ఎబి హాస్టల్ లో జరిగిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఘనంగా జరిగిన మిత్రుల ఆత్మీయ సమ్మేళ నానికి హాజరై మిత్రులందరితో కలివిడిగా, ఆనందంగా గడిపిన మిత్రుడు ఇంతలోనే మృతి చెందిన వార్త మిత్రులను బాధకు గురిచేసింది. తోటి మిత్రునికుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంవల్ల మిత్రులంతా కలిసివారి పిల్లల చదువు కోసం కొంత భరోసాగా నిలబడి వనపర్తి ఎబి, హాస్టల్ పూర్వపు విద్యార్థులందరూ కలిసి రూ.43 000 వెంకటయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎబి హాస్టల్ పూర్వ విద్యార్థులు గోర్లక్రాంతికుమార్, గోవిందు,ద్యారపోగు రవిప్రసాద్, గంధం ప్రసాద్, గంధం రాజు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభపై కేసీఆర్‌తో నేతల సమాలోచనలు

**భూత్పూర్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ,రజతోత్సవ మహాసభ, ప్లీనరీ సమావేశాలు ఈ నెల 27న భారీ ఎత్తున నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం,మహబూబ్‌నగర్. నల్గొండ జిల్లాల ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్)ఎర్రవెల్లి నివాసంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ముఖ్యనేతలు,మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,లక్ష్మారెడ్డి,నిరంజన్‌రెడ్డిలతో పాటు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే విజయభాస్కర్‌రెడ్డి,మాజీ ఎంపిలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి,జోగినపల్లి సంతోష్‌కుమార్,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,అంజయ్య యాదవ్,చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి,పట్నం నరేందర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి,మర్రి జనార్ధన్‌రెడ్డి,గువ్వల బాలరాజ్,జైపాల్ యాదవ్,జీవన్‌రెడ్డి తదితరులతో పాటు ఖమ్మం,నల్గొండ ఉమ్మడి జిల్లాల ముఖ్యనేతలు పాల్గొన్నారు.



ఉమ్మడి పాలమూరు జిల్లాల ముఖ్యనేతలతో సమావేశమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## శ్రీకేదారేశ్వర చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

◆ రాములోరి కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి ◆ వేలాదిగా తరలిరానున్న భక్తులు

◆ నేటి నుంచి శ్రీరామనవమి వేడుకలు ◆ కోలాటం,బండలాగుడు పోటీలు ప్రారంభం



రథోత్సవం (తేరు)

**ఉప్పునుంతల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీకేదారేశ్వర చెన్నకేశవ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు నేటి నుంచి శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. 6న ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సీతా రామ కళ్యాణం, అనంతరం కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥ డా. కొత్త చిన్న జంగిరెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 4 గం.లకు కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, ఉత్సావాల నిర్వాపకులు తెలిపారు. కోలాటం పోటీలో గెలుపొందిన విజేతలకు దాత కట్ట నారాయణరెడ్డి ఆర్థిక సహకా రంతో మొదటి బహుమతి రూ.15 వేలు, ద్వితీ య బహుమతి రూ.10 వేలు, తృతీయ బహు మతి రూ.5 వేలు దీంతో పాటు పాల్గొన్న అన్ని జట్లకు ప్రోత్సా హక బహుమతి రూ.3 వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. 7న సోమవారం వేకువజామున 5 గం.లకు రథోత్స వం (తేరు) కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం ఉదయం 10 గంటలకు అంతరాష్ట్ర స్థాయి జూనియర్ విభాగం బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటిలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి దాత కట్ట కొండల్ రెడ్డి రూ. 50 వేలు అందజేయగా, ద్వితీయ బహుమతి కొత్త పెద్ద జంగిరెడ్డిచే రూ. 40 వేలు, తృతీయ బహుమతి సింగిల్ విండో డైరెక్టర్, సూరం నారాయణరెడ్డిచే రూ.30 వేలు అందజేత, నాలుగో బహుమతి కట్ట జనార్దన్ రెడ్డి (తూర్పు)చే 20 వేలు అందజేత, ఐదో బహుమతి సూరం రాజేందర్ రెడ్డిచే రూ.10 వేలు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. జూనియర్ విభాగంలో పాల్గొన్న ప్రతి జట్లకు రూ.5 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. అంతరాష్ట్ర వృషభ రాజుల బండ లాగుడు జూనియర్ పోటీలను తిలకించేందుకు వచ్చిన వారికి మాజీ జెడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి సౌజన్యంతో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, నిర్వాహకులు తెలిపారు.అదే రోజు సాయంత్రం 5 గం.ల నుంచి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 15 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేలు, తృతీయ బహుమతి రూ. 5 వేలు స్వర్గీయ నామని భాగ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నామని రామచంద్రయ్య, మామని రాంగోపాల్‌లచే గెలుపొందిన విజేతలకు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. 8 న మంగళవారం ఉదయం 8 గంటలకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 6 వేలు,ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతి రూ. 2 వేలు ఐఎన్‌టియుసి, మేస్త్రి మేకలరామచంద్రయ్య చేతుల మీదుగా అందజేత,ఆదే రోజు ఉదయం 9 గం.లకు చిడతల భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లోగెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 20 వేలు తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేత, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు చేతులమీదుగా అందజేత,తృతీయ బహుమతి రూ. 10 వేలు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.అదే విధంగా ఉదయం 10 గంటలకు అంతరాష్ట్ర స్థాయి వృషభ రాజుల బండ లాగుడు పోటీలు సీనియర్ విభాగం పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సీనియర్ విభాగంలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 60 వేలు చీమల బ్రదర్స్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి సోదరులచే అందజేత, ద్వితీయ బహుమతి కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొఫెటర్ డాక్టర్ కొత్త చిన్న జంగిరెడ్డిచే రూ. 50 వేలు అందజేత, తృతీయ బహుమతి రూ.40 వేలు బొల్లె బాలయ్య చేతుల మీదుగా అందజేత, నాలుగో బహుమతి రూ. 30 వేలు డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు చేతుల మీదుగా అందజేయనున్నట్లు వారు వివరించారు.అదే విధంగా ఐదో బహుమతి రూ. 20 వేలు నామాల తిరుపతయ్య రామకృష్ణ ట్రేడర్స్ వారి చే అందజేత, సీనియర్ విభాగంలో పాల్గొన్న ప్రతి జట్టు కు ప్రోత్సాహక బహుమతి రూ.5వేల చొప్పున ప్రోత్సాహకం అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన వారందరికీ పద్మావతి ఇండస్ట్రీస్ ఎడ్లనరేష్ యాదవ్ ఆర్థిక సహకారంతో అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.అదే రోజు సాయంత్రం 4 గం.లకు ముగింపు సమావేశం , విజేతలకు బహుమతులు ప్రదానం అందజేయడం జరుగుతుందని ఆలయ కమిటీ, ఉత్సాహ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



శ్రీరామనవమి ఉత్సావాలకు ముస్తాబైన శ్రీ కేదారేశ్వర ఆలయం



ఆలయ ముఖ ద్వారం

## బీసీల 42శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

● సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన కులగణనను వైఐఎఫ్ స్వాగతిస్తోంది

● భూత్పూర్‌లో యాదవ విద్యావంతుల వేదిక (వైఐఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్

**భూత్పూర్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన బీసీ కులగణనను యాదవ విద్యావంతుల వేదిక(వైఐఎఫ్) స్వాగతిస్తోందని,దీనికి చట్టబద్దత కల్పించినప్పుడే సార్థకత ఏర్పడుతుందని యాదవ విద్యావంతుల వేదిక(వైఐఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు.శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యాదవ విద్యావంతుల వేదిక(వైఐఎఫ్) దేవరకద్ర నియోజక వర్గస్థాయి అవగాహన తరగతుల కార్యక్రమానికి చలకాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న బీసీల కులగణనను సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టి వారికి 42శాతం రిజర్వేషన్‌ను కల్పించడం హర్షింపతగ్గ అంశమని పేర్కొన్నారు.దీనికి చట్ట బద్దత కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో పొందుపర్చాలని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ తప్ప మిగతా పార్టీలు బీసీ 42శాతం రిజర్వేషన్‌కు చట్టబద్దత కల్పించడంతో జాప్యం వహిస్తున్నాయని అన్నారు.జనాభా దమాషా ప్రకారం బీసీలలో రిజర్వేషన్ అమలు చేయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ నాడు దేశంలో అధిక జనాభా కలిగిన బీసీలను దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్‌ను ఆచరణలోకి తెచ్చారని పేర్కొన్నారు.అగ్రవర్గాలు,అగ్రకులాలు ఈ రిజర్వేషన్ కార్యరూపం దాల్చడంలో అడ్డుపడ్డారని విమర్శించారు.ప్రస్తుతం దేశంలో బీసీలకు కేవలం 27శాతం రిజర్వేషన్ మాత్రమే ఉందని పేర్కొన్నారు.వృత్తులపై ఆధారపడినవారే బీసీ కులాల్లో అధికంగా ఉన్నారని అన్నారు.రాష్ట్ర జనాభాలో యాదవులు దాదాపుగా 30లక్షల మంది ఉన్నారని చలకాని వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బైకాని బాలు యాదవ్,వెంకట్ నర్సయ్య యాదవ్‌లతో పాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణయాదవ్,ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ యాదవ్, లక్ష్మినర్సింహా యాదవ్,బత్తుల మల్లేష్ యాదవ్,ఊషన్న యాదవ్, కృష్ణయ్య యాదవ్,రామాంజనేయులు యాదవ్ ,కిష్టయ్య యాదవ్,మహేష్ యాదవ్,రెడ్డికుంట వెంకటేష్ యాదవ్,చెన్నయ్యయాదవ్,బత్తులశ్రీనివాస్ యాదవ్, ధనుంజయ్ యాదవ్,మల్లేష్ యాదవ్,శివకుమార్ యాదవ్, గోపాల్ యాదవ్,భీమన్న యాదవ్,రాములు యాదవ్,చందు యాదవ్, నాగన్న యాదవ్,తిరుపతయ్య యాదవ్,నరేందర్ యాదవ్, శివకుమార్ యాదవ్,అంజయ్య యాదవ్,మండడి అంజనేయులు యాదవ్,మల్లిఖార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో యాదవ విద్యావంతుల వేదిక సదస్సులో ప్రసంగిస్తున్న చలకాని వెంకట్ యాదవ్



సదస్సుకు హాజరైన నియోజకవర్గస్థాయి యాదవ విద్యావంతులు

## 2024-25 ప్రాపర్టీ టాక్స్ వసూలలో
## పెబ్బేరుకు 7వ స్థానం



ప్రాపర్టీ టాక్స్‌లో పెబ్బేరుకు ఏడవ స్థానం వచ్చినందుకు సంబరాలు చేసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

**పెబ్బేరు, ఏప్రిల్5 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక సంఘంలోని హోటల్ లు, రెస్టారెంట్ లపై మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా బోజనంలో నాణ్యతా, పరిశుభ్రత పాటించనిపలు హోటల్‌లపైన రూ.11,500 జరిమానా విధించారు. కమిషనర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ హోటల్లలో భోజననికి కావలసిన వస్తువులు ఫ్రెష్‌గా, నాణ్యతా కలిగినవే వండాలని, నిలువ ఉంచిన కూరగాయలను వాడరాదని సూచించారు. ఇలాంటి తనిఖీలు ప్రతీ వారం ఉంటాయని నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటల్‌లను జరిమానా తో పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రజలకు ధన్యవాదాలు చెప్పిన కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ప్రాపర్టీ టాక్స్ వసులలో రాష్ట్రంలో 7 స్థానం పెబ్బేరు పురపాలక సంఘం నిలిచిందని దీనికి మున్సిపల్ రాష్ట్ర సిడిఎంఏ వారు ప్రశంస పత్రం అందించారని దీనికి సహకరించిన సిబ్బందికి, పట్టణ ప్రజలకు కమిషనర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,మేనేజర్ గణేష్ బాబు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని శ్రీ రామ థియేటర్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కలుగులో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు పట్టణంలోని 20వ వార్డుకు చెందిన శ్రీను (40 )సంవత్సరాలు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. చుట్టుపక్కల వారు డ్రైనేజీలో పడిపోయిన మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి పరిశీలించారు. మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో డ్రైనేజీలో మృతి చెందిన వ్యక్తిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జడ్చర్ల పాస్టర్స్ అసోసియన్ నూతన కమిటీ ఎన్నిక

**మిడ్జిల్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మాచారం జిప్సీ చర్చి ఆవరణంలో పాస్టర్ శ్యామ్, పాస్టర్ మోషే ఆధ్వర్యంలో జడ్చర్ల పాస్టర్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. కమిటీ చైర్మన్‌గా రెవరెండ్ పాస్టర్ విలియంబోతు వైస్ చైర్మన్ రెవ. ఏలియా. రెవ. జాను సెక్రెటరీ రెవ. సువార్త రాజు, అసిస్టెంట్ సెక్రెటరీ రెవ. స్టీవెన్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవ. భాస్కర్, కోశాధికారి రెవ. నాథన్, అసిస్టెంట్ పాస్టర్ ఆశీర్వాదం, పాస్టర్ టి.పరంజ్యోతి, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ రాజ్‌పాల్, తిమోతి సలహాదారులు రెవ. పాస్టర్‌పాల్ చందర్,రెవ. పాస్టర్ రత్నం, రెవ. శామ్యూల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 22 పాస్టర్ విలియంబుత్తు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రేమ, సహనము, ఓర్పు కలిగి వారికి శాంతిని అందించాలని ప్రేమపూర్వకముగా ఒకరినొకరు ప్రేమించాలని ఏసుక్రీస్తు యొక్క ప్రేమను ఇతరులకు ప్రతి పాస్టర్ పంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితర పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఊట్కూర్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి అనంతరం అదే గ్రామానికి చెందిన సోనమ్మ ఇంట్లో వారితో కలిసి ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో చేసిన వంటను మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు అందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం చేయనటువంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాబోయే కాలంలో కూడా ప్రజలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ చింతా రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణార్జునరెడ్డి, ప్రభుత్వ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

## జగదేకవీరుడి కళ్యాణానికి వేళాయె...

శ్రీరామనవమి వేడుకకు ముస్తాబైన ఆలయాలు





వేడుకలకు ముస్తాబైన సీతారామస్వామి ఆలయం

**బిజినపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** లోక కళ్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణ వేడుకకు ఆలయాలు ముస్తాబయ్యాయి. జగదానంద కారకుడు, జగదభిరాముడు, దశరథ పుత్రుడిగా తీరొక్కపేరుతో పిలుచుకునే సీతారామచంద్రస్వామి వారి కల్యాణ వేడుకతో గంగారం, పాలెం, లట్టుపల్లి జగిన తండా, వడ్డేమాన్, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. అత్యంత వైభవోపేతంగా జరిగే ఈ కల్యాణాన్ని కనులారా తిలకించేందుకు భక్తకోటి వేయికళ్లతో ఎదురుచూస్తోంది. జగదేక వీరుడు జానకిరాముడు, సీతమ్మకు జరిగే కమనీయమైన పెళ్లి వేడుక కోసం సీతారామ స్వామి ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. లట్టుపల్లి జగిన తండా లో కమనీయంగా సాగే కల్యాణ వేడుకకు ఆలయ ధర్మకర్తలు మాను నాయక్ అంజలి ప్రతీ ఏటా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించడం ఆనవాయితీగా వస్తోంది అని రత్లవత్ మాన్‌సింగ్ మణెమ్మ దంపతులు తెలిపారు. వైభవోపేతంగా సాగే ఈ వేడుకను కనులారా వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

**కృష్ణ, ఏప్రిల్5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కున్సి గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి 38వ జాతర బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శనివారం ఉదయం గోపాలస్వామికి కృష్ణానది లో స్నానం చేయించిన అనంతరం, మధ్యాహ్నం నుండి గోపూజ, నూతన పాల ఉట్లు, స్తంభం పూజ, సుదర్శన యాగం, ఆదివారం తెల్లవారు జామున ప్రభోత్సవం, గ్రామస్తుల నుండి జ్యోతులు, సాయంత్రం 7గంటల నుండి 9 గంటల వరకు శ్రీ గురుబసవ రాజ గురువులు యోగ ఆశ్రమం మల్దకల్ వారిచే ప్రవచనం ఉంటుంది. సోమవారం తెల్లవారుజామున 5.30 నిముషాలకు రథోత్సవం, సాయంత్రం 5 గం.లకు పాల ఉట్ల కార్యక్రమలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.7గం.లకు ప్రవచనం ఉంటుంది. ఈ కార్యక్రమానికి పరమ పూజ్యులు శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి, పశ్చిమద్రి సంస్థాన విరక్త మఠం నేరడ్గం, గురుమూర్తి శివా చార్య మహాస్వాములు, సంస్థాన హీరే మఠం కాదేర్చు,డా.చీరలింగ మహాస్వామి చేగుంట సానిధ్యంలో జరుగుతుంది. వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరై విజయవంతం చేయవలసిందిగా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ గ్రామ ప్రజలు కోరారు.

## తెలంగాణ డీజీపీని సన్మానించిన రాచాల బృందం



డిజిపిని సన్మానిస్తున్న రాచాల బృందం

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** తెలంగాణ డిజిపి డా.జితేందర్‌ని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో వారి బృందం ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం వనపర్తి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమొక్క అందించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అరాచకాలపై డీజీపీకి ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో విచారణ జరిపి ఆయనను జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసి, ఆ మరుసటి రోజే రాష్ట్ర డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారన్నారు. బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు మేరకు అవినీతి అధికారిపై చర్యలు తీసుకున్న డీజీపీకి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.డీజీపీని సన్మానించిన వారిలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తులజితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, వడ్డె రాజు తదితరులు ఉన్నారు.

